ఎంపీడీవోల బదిలీ

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 11: నిర్మల్ జిల్లాలో పలువురు ఎంపీడీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులను జారీ చేసింది. నిర్మల్‌జిల్లాలో మొత్తం 18 మండలాల పరిధిలో 14 మంది ఎంపీడీవోలను ఆదివారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని పని చేస్తున్న మోహన్‌రెడ్డి, రమేశ్, గోపాలకృష్ణరెడ్డి, శేఖర్‌లను ఆదిలాబాద్ జిల్లాకు, ఎం.దేవేందర్‌రెడ్డి, ఎం.మోహన్‌లను మంచిర్యాల జిల్లాకు, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్లు, నాగనాథ్, సాయిరాం, వనజ, సరోజ, సురేశ్‌బాబు, విజయ్‌భాస్కర్‌రెడ్డిలను నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. బదిలీ అయిన అధికారులు వెంటనే విధుల్లో చేరాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.

ఘనంగా పండిత్ దీన్‌దయాల్ వర్ధంతి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 11: పండిత్ దీన్‌దయాల్ వర్ధంతిని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీరామరాజు, నరేశ్, రాజేందర్, పతికె ప్రకాశ్, రచ్చ మల్లేశ్, హన్మంత్‌లు పాల్గొన్నారు.

మార్చి 2 న హజ్ యాత్రికులకు శిక్షణ

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి,11: హజ్ యాత్రకు వెళ్లే వారికి వచ్చే నెల 2 న నిర్మల్ జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హజ్ సొసైటీ బాధ్యులు తెలిపారు. నిర్మల్‌లో శనివారం జరిగిన సమావేశంలో సభ్యులు తెలిపారు. 2024 సంవత్సరం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ఇతర ప్రైవేటు ట్రావెలర్స్ ద్వారా వెళ్లే హజ్ యాత్రికులకు మార్చి 2న నిర్మల్ పట్టణంలోని ఈడెన్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని హజ్‌యాత్రకు ఎంపికైన వారు పాల్గొనాలన్నారు. హజ్ సొసైటీ ఈ యేడాది సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఖాజా ఆరీఫ్ అహ్మద్, గులాం దుర్గాని, ఎండీ. అలీమొద్దీన్, ఎండీ సమీ, అబ్దుల్ రహీం, ఎండీ. హఫీజొద్దీన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, PURSHOTEM JAHWAR, S/O, RADHA KISHAN JAHWAR AND SEETA DEVI JAHWAR (Old name) R/o. H.No TRT - 222/56, SIRSILK COLONY Sirpur kagaznagar komrumbheem Asifabad District, I have changed my name as PURUSHOTTAM JHAWAR S/O RADHA KISHAN JHAWAR and SITA JHAWAR (New Name)
NTK-00000

★I,SREENIVASULU DASARI,S/O DASARI VENKATA SUBBAIAH, (Old name) R/o H.No. A-1,KK-2 Bungalows, Mandamarri, Mandal: Mandamarri, Dist: Mancherial. I have Changed my name as DASARI SRINIVASULU S/O DASARI VENKATA SUBBAIAH, (New Name)
NTK-317348

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

భక్తిశ్రద్ధలతో చలి బోనాలు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 11 : నిర్మల్ పట్టణంలోని శాంతినగర్, బంగల్‌పేట్, ఆదర్శనగర్ కాలనీతో పాటు అన్ని వార్డుల్లో ఆదివారం గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో చలి బోనాలను సమర్పించారు. వేకువ జామున ఆలయాలకు చేరుకుని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

నిర్మల్ అర్బన్: బోనాలు సమర్పిస్తున్న భక్తులు

ఖానాపూర్ టౌన్ : పోచమ్మతల్లికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

● సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్, పిబ్రవరి 11: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం చలిబోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు ఉదయాన్నే లేచి ముత్యాలమ్మ, మహాలక్ష్మి తదితర ఆలయాలకు కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. పిల్లాపాపలు సల్లంగా ఉండాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.

● మామడ మండలంలో..

మామడ,ఫిబ్రవరి11: మండలంలోని పొన్కల్‌లో ఆదివారం మహాలక్ష్మి, పోచమ్మ అమ్మవార్లకు మహిళలు బోనాలు సమర్పించారు. బోనాలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించారు. తమను సల్లంగా చూడు తల్లి అంటూ మొక్కుకున్నారు.కార్యక్రమంలో యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● సోన్ మండలంలో..

సోన్, ఫిబ్రవరి 11: నిర్మల్, సోన్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం చలిబోనాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయమే ఆయా గ్రామాల్లో పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యాన్ని సమర్పించారు.

● భైంసాలో..

భైంసా, ఫిబ్రవరి11: పట్టణంలో ఆదివారం మహిళలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఆలయంలో ఉదయాన్నే బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

● మహాలక్ష్మి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

ముథోల్, ఫిబ్రవరి11 : మండలంలోని తరోడా గ్రామంలోని మహాలక్ష్మి పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినట్లు వివరించారు. మాజీ ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీ గంగాధర్, మాజీ సర్పంచ్‌లు అరిఫ్, రవి, చిన్నన్న, శంకర్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

● ఆలయాల అభివృద్ధి కృషి

ముథోల్, ఫిబ్రవరి11: ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని తరోడా గ్రామంలో మహాలక్ష్మి, పోచమ్మ ఆలయ పున:ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులను ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనర్సాగౌడ్, మాజీ సర్పంచ్ రవి, రాంచందర్, బాసర జడ్పీటీసీ వసంత రమేశ్, నాయకులు సాయి బాబా, ఎంపీటీసీ గంగాధర్ ఉన్నారు.

● పోచమ్మకు చలి బోనాలు

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 11: ఖానాపూర్ పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో శాంతినగర్‌లోని శ్రీముత్యాల పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించారు. ఆదివారం ఉదయమే పోచమ్మ ఆలయానికి వచ్చి మహిళలు బోనాలు సమర్పించి పూజలు చేశారు.

● దస్తురాబాద్‌లో..

దస్తూరాబాద్, ఫిబ్రవరి11 : మండల కేంద్రంతో పాటు,మండలంలోని గ్రామాల్లో పోచమ్మ తల్లులకి ఆదివారం మహిళలు చలి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఉదయమే బోనాలను నెత్తిన పెట్టుకొని భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లుల ఆలయాలకు చేరుకొని బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలను చేసి మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఫిబ్రవరి, 11 : భైంసా ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో మూడు ఆపరేషన్ థియేటర్‌లు ఏర్పాటు చేయడంతో పాటు లాప్రోస్కోపిక్ అందుబాటులో ఉంచుతామన్నారు. వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. 43 లక్షల రూపాయలతో ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం కొత్తగా నియామకమైన వైద్యులు శృతి, రజనికాంత్, దయానంద్ రెడ్డి, నరేశ్, శ్రీకాంత్‌లను సన్మానించారు. ఈ సమావే శంలో పాలకవర్గ సభ్యులు సోలంకి భీంరావు, వైస్ చైర్మన్ సాగరబాయి రాజన్న, ఎంపీపీ అబ్దుల్ రజాక్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కాశీనాథ్, వైద్యులు అనిల్, కైలాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అరవింద్ తదితరులు ఉన్నారు.

భైంసా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

● గ్రామాభివృద్ధికి కృషి

ముథోల్, ఫిబ్రవరి, 11: గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, మాజీ సర్పంచ్ దత్తు, నిమ్మపోతన్న, రాంచందర్, తదితరులు ఉన్నారు.

● విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ..

విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంఘ భవనానికి కామన్ డెవలప్‌మెంట్ ద్వారా నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అదేవిధంగా బాసరలో గెస్ట్‌హౌస్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఉద్యోగులు కోరగా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి స్థలమిచ్చేందుకు పాటుపడతానన్నారు. రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసీ లింగన్న, ముథో ల్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, బాసర జడ్పీటీసీ వసంత రమేశ్, బాసర ఎంపీపీ విశ్వనాథ్ పటేల్, ఉద్యోగ సంఘం స్థానిక బాధ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

భైంసా, ఫిబ్రవరి, 11: రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించారని ప్రతిపాదనలు సవరించి అధిక నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం అంబేద్కర్ భవనం ముందు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 1.5 శాతం పెంపుతో గొప్పలు చెప్పుకుంటున్నదని విమర్శించారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు రాజారాం, గంగారాజు, మనోజ్, బాబన్న, రుద్రప్రతాప్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో డాక్టర్ రవీందర్‌రెడ్డి

● డీఈవో రవీందర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 11: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసినప్పుడే అనుకున్న రంగంలో రాణించవచ్చని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతితిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులకు పాఠశాల దశ ఎంతో కీలకమని భవిష్యత్తులో ఏరంగంలో స్థిరపడాలో నిర్ణయించేది పాఠశాల దశనేనని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక నృత్యాలు, నాటికలు అందరిన్ని ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డీజీఎం రమణ, గోవర్ధన్ రెడ్డి, నిర్మల్ జోనల్ దేవిదాస్, ప్రిన్సిపాల్ రాందాస్, శిరీష ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నేడు సాయిబాబా జాతర

● భారీగా తరలి రానున్న భక్తులు
● ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ

ఖానాపూర్, ఫిబ్రవరి 11: ఖానాపూర్ పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయ 27వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం జాతర జరుగనుంది. ఈ వార్షికోత్సవ జాతరకు ఇతర జిల్లాలతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకునేందుకు తరలి రానున్నారు. భక్తులకు అనుగుణంగా ఆలయంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరలో పాల్గొనేందుకు సుమారు లక్ష మంది భక్తులు రానున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ ఆధర్యంలో భక్తులకు మహా అన్నదానం నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్, కార్యదర్శి కొక్కుల ప్రదీప్ తెలిపారు. శిర్డీ పుణ్యక్షేత్రం నుంచి ప్రత్యేకించి బాబా పాదుకలను ఆలయానికి తీసుకువచ్చి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఉత్సవాలకు ప్రధానాకర్షణగా పలువురు అవధూత్ స్వాములు, గురువులు ఇక్కడికి కదిలిరానున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తులు నిబంధనలు పాటిస్తూ బాబాను దర్శించుకోవాలని కోరుతున్నారు. కాగా సాయిబాబా ఆలయం ఖానాపూర్–నిర్మల్ ప్రధాన రహదారి ఆనుకొని ఉండడంతో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్‌ను తర్లపాడు మీదుగా మళ్లిస్తున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పోలీసులు పూర్తి చేశారు. ఖానాపూర్ సీఐ మోహన్, ఎస్ఐ లింబాద్రి ఆధ్వర్యంలో భారీబందో బస్తును ఏర్పాటు చేశారు.

జాతరకు ముస్తాబైన సాయిబాబా ఆలయం

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

కుంటాల, ఫిబ్రవరి, 11: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఉదయం 11నుంచి 1 గంటల వరకు జరిగిన ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పాఠశాలలో ఏ, బీ సెంటర్లలో మొత్తం 816 విద్యార్థులకు 790 మంది హాజరుకాగా 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్‌లు శ్రీనివాస్ ప్రసాద్, శ్రీకాంత్‌లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులతో పాఠశాల ఆవరణ కోలాహలంగా మారింది. పరీక్ష పూర్తయిన తర్వాత విద్యార్థులు బయటకు వెళ్లే సమయంలో తల్లిదండ్రుల అత్యుత్సాహంతో గేటు దగ్గర కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. తల్లిదండ్రులు గేటు దగ్గర ఒకేసారి గుమిగూడడంతో పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

● సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్, పిబ్రవరి 11: మండలంలోని జామ్ బాలికల గురుకులంలో ఆదివారం జరిగిన ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో మొత్తం 504 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 487 మంది పరీక్షకు హాజరయ్యారు. మిగతా 17 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

● భైంసాలో..

భైంసా, ఫిబ్రవరి, 11: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని నిర్మల్‌లో రోడ్‌లో గల టీఎస్‌డబ్ల్యూ గురుకుల బాలికల పాఠశాల కేంద్రంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించారు. 408 మంది విద్యార్థులకు గాను 390 మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ సుమలత తెలిపారు.

కుంటాల పరీక్ష కేంద్రం వద్ద హాల్‌టికెట్లతో విద్యార్థులు

● ముథోల్ మండలంలో..

ముథోల్, ఫిబ్రవరి,11: మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన గురుకుల 5వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్ష కేంద్రంలో 456 విద్యార్థులకు గాను 431 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ అమృతయ్య తెలిపారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

దస్తూరాబాద్, ఫిబ్రవరి11: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేశారు. బుట్టాపూర్, రేవోజీపేట్, గొడిసెర్యాల్, మున్యాల్, అకొండపేట గ్రామాలతో పాటు దస్తూరాబాద్‌లో సీసీ రోడ్లకు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో డీటీ తెలంగరావు, ఎంపీడీవో విజయ భాస్కర్, ఎంపీవో అనిల్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, యూత్ అధ్యక్షుడు గుండ నరేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి మహిళా తోడ్పాటు ఎంతో అవసరం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 11: దేశాభివృద్ధికి మహిళా తోడ్పాటు ఎంతో అవసరమని నేషనల్ హ్యూమెన్ రైట్ మెంబర్‌విజయ భారతి అన్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని రెడ్డి సంఘ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మహిళా శక్తి సమ్మేళన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు అనడానికి కొంత మంది మహిళలు సాధించి ఆదర్శంగా నిలిచారని రానున్న రోజుల్లో కొంత మంది కాకుండా అనేక మంది అని చెప్పుకునే స్థాయికి మహిళలు ఎదగాలన్నారు. ప్రపంచ దేశాలు భారతీయ సంస్కృతిని గౌరవిస్తున్నాయని మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ అనుసరించాలన్నారు. అనంతరం పలువురు మహిళలు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సునిత రాంమోహన్, డీఆర్‌డీఏ విజయ లక్ష్మి, డాక్టర్ రజిని, డాక్టర్ స్వప్న, శ్రీదేవి, కవితా రెడ్డి, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

భారత రత్న ప్రకటించడంపై హర్షం

నిర్మల్ అర్బన్, పిబ్రవరి 11 : కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధాన మంత్రి పీ.వీ నర్సింహ రావుకు ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించడాన్ని హర్షిస్తూ ఆదివారం శాంతినగర్ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద గల పీ.వీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పీవీకి భారత రత్న ప్రకటించడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిషోర్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌రావు, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రాజేశ్వర్ పాండే, వెంకటేశ్వర్, గోవిందర్‌రావు, కిషన్, బీమ్‌రావు, సంతోష్, చైతన్య తదితరులు ఉన్నారు.

ఆర్మీ జవాన్ దంపతులకు సన్మానం

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి11: ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ అడ్వాల నగేశ్ దంపతులను గ్రామస్తులు శాలువతో ఘనంగా సత్కరించారు. 24 ఏండ్లుగా ఇండియన్ ఆర్మీలో విశిష్ట సేవలను అందించి ఉద్యోగవిరమణను పొందారు. ఇందుకుగాను గ్రామస్తులు వారిని అభినందించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పుష్పాల స్వప్న, ఎంపీవో చంద్రశేఖర్, మజీత్, బాశెట్టి చిన్నయ్య, పుష్పాల ఉపేందర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 11: అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు అంబేద్కర్ యువజన సంఘం కృషి చేస్తున్నదని రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు బత్తుల రంజిత్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యువజన సంఘం ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. డాక్టర్. బీఆర్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగ పాలన సాధించేందుకు యువజన సంఘాలు ముం దుకు రావాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు కత్తి నవీన్, శైలజ, లింగయ్య, చందు, అభిలాష్, ప్రశాంత్, రత్నం, రాజేశ్వర్, రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 11: కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నందున రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం తప్పదని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రాజన్న అన్నారు. ఆదివారం భగత్‌సింగ్ భవనంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. దేశ ప్రజలకు అచ్చేదిన్ అంటూ గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అన్నిరకాలుగా మోసం చేసిందన్నారు. అందుకే దేశవ్యాప్తంగా ఈనెల 16న జరిగే కార్మికుల సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగన్న, లక్ష్మి, ముత్తవ్వ, పోశెట్టి, తదితరులు ఉన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి

భైంసా, ఫిబ్రవరి, 11 : రైతులకు కనీస మద్దతు ధర ఎంఎస్‌పీ చట్టం చేయాలని, దేశ వ్యాప్త రైతు రుణమాఫీని అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని అఖిల భారత రైతుల కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు కోరారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనం ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరల చట్టం కోసం రుణమాఫీ కోసం, ఉద్యమం సందర్భంగా రైతాంగం పై పెట్టిన కేసులను ఉపసంహరణ చేయాలని ఉద్యమంలో అమరులైన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తన్న, కృష్ణదాస్, గంగాధర్, విట్టల్, మహేంధర్, రాజారాం, ప్రతాప్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అలేఖ్య హత్యను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి11: ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో ఇటీవల జరిగిన అలేఖ్య హత్యను నిరసిస్తూ ఎంపీపీ మోహిద్‌తో పాటు సత్తనపల్లి గ్రామస్తులు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి నిరసన వ్యక్తం చేశారు. అలేఖ్యను అతికిరాతకంగా చంపిన వ్యక్తి శ్రీకాంత్‌ను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు బేర తిరుమల్లేశ్,